

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 4-11-2026 పేజీలు : 16

కురవి మండలంలో ఆర్టీఏ కొరడా..

- బడి పిల్లల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు!
- ఓవర్‌లోడ్ ఆటోలు సీజ్..
- సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు

4 పేజీలో...

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి..

- నవంబర్ 6 చివరి గడువు.. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

2 పేజీలో...

బెల్లంపల్లిలో ఇళ్ల పట్టాల కోసం రీసర్వే ప్రారంభం

5 పేజీలో...

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

– ఎస్సై రమేష్

నాగర్ కర్నూలు, నవంబర్ 3 తెలకపల్లి మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు దుందుభి వాగు నుండి తెలకపల్లి వైపు ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ ను పట్టుకున్నారు ట్రాక్టర్ నెంబర్ TS 31T8977గా గుర్తించారు ఈ మేరకు కేసు నమోదు చేసి జరిమానా విధించే నిమిత్తం ట్రాక్టర్ను తహసిల్దార్ కు అప్పగించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.



జన ఆవాసాల మధ్య ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్



- జన ఆవాసాల మధ్య ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్
- వెంటనే ఎత్తివేయాలి జాయింట్ యాక్షన్ కమిటీ జె ఎ సి,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 3 (విజన్ ఆంధ్ర బ్యూరో): నాటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2001 సంవత్సరంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఉప్పల్, కాప్రా, అల్వాల్ మున్సిపాలిటీల వ్యర్థాలను జవహర్ నగర్ లో వేయడానికి 330 ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని కేటాయించింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని విస్తృతపరిచి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న చెత్త నంతటిని జవహర్ నగర్ కు తరలించడం మొదలు పెట్టింది. అలా మొదలైన చెత్త రవాణా హైదరాబాద్ మహానగరంలో ఉన్న చెత్తాచెదారం మొత్తం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు చేరడం మూలంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ గోల్కొండ కోటను తలపించేలా నేడు దర్శనమిస్తుంది.

8 పేజీలో...

రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

- సదాశివపేట మండల వ్యవసాయాధికారి
- సబ్సిడీ, ధృవీకరణ పత్రాల మంజూరు పేరుతో రైతు నుంచి డిమాండ్
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ



తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, నవంబర్ 03: లంచం తీసుకుంటూ సదాశివపేట మండల వ్యవసాయ అధికారి (హీూా) రమేష్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఓ రైతు సబ్సిడీ, ధృవీకరణ పత్రాల మంజూరు కోసం మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ఆశ్రయించాడు. ఆ పని చేసి పెట్టేందుకు ఎంఏఓ రమేష్ రూ.20,000 లంచం డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. రైతు ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో వల పన్నిన ఏసీబీ అధికారులు, మార్క్ చేసిన రూ.20 వేల

16 పేజీలో...

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం

ముధోల్, నవంబర్ 3: (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.

2 పేజీలో...

ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల మెరుగుదలకు చర్యలు

5 పేజీలో...



స్టేషన్ గుండ్రతిమడుగులో పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 3(విజన్ ఆంధ్ర): డోర్నకల్ నియోజకవర్గం, కురవి మండలంలోని స్టేషన్ గుండ్రతిమడుగు గ్రామానికి చెందిన పలువురు నాయకులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీమతి సత్యవతి రాథోడ్ నేడు పరామర్శిం చారు. వల ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న గ్రామ మాజీ సర్పంచ్ పాల్త్యా లాలును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దేవత్ కబీర్‌ను శస్త్రచికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుం డగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

అలాగే ఇటీవల ప్రమాదానికి గురై రెండు చేతులు విరిగి చికిత్స అనంతరం కోలుకుంటున్న ఇస్లావత్ బద్రు ను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బోడ శ్రీను నాయక్, భూక్య కోటేష్, వీరన్న, సూర్య, తేజావత్ రాజు, భూక్య ధన్సింగ్, చిన్న, శ్రీను, చందు, రకేడ్జ్, మాణిక్ రావు, భూక్య రమేష్, లోక్య, సురేష్, రుడావత్, సుమన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలుకు ఘన సన్మానం

జన్నారం, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు దమ్మ ఇం దిరా రాజన్నను పలువురు అధకారులు ఘనంగా సన్మానించారు. లక్షటిపేటలోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా 31 సంవత్సరా లు సేవలు అందించి గత నెలలో పదవి విరమణ పొందిన దమ్మ ఇందిర రాజన్నకు జన్నారం మండ లంలోని రేండ్లగూడ గ్రామంలో గ్రామానికి చెందిన పలువురు అధికారులు సన్మాన కార్యక్రమం ఏర్పా టు చేసి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు దామక కమలాకర్, నిర్మల్ జిల్లా డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి రామలిం గయ్య, తాళ్లగురజాల పోలీస్ స్టేషన్ హెడ్ కాని స్టేబుల్ దేవిరాజం, రేండ్లగూడ మాజీ ఎంపీటీసీ దా ముక కరుణాకర్ మమత, మాజీ ఉపసర్పంచ్ ప్ర స్తుత వార్డు సభ్యులు దామక రాజరత్నం, మాజీ సిడిపిఓ లక్ష్మీకళావతి, భీంపూర్ మండల ఎంపి డిఓ కార్యాలయ సూపరిండెంట్ సరళ గ్రామ పెద్ద లు దామక జాన్, సంజీవరావు, అర్జున్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



1వ వార్డు ఈదుల పూసపల్లిలోలి బతుకమ్మ ఘాటు, స్మశాన వాటిక వెంటన్నే నిర్మించాలి

- వార్డుల్లో స్థానిక సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గౌని వెంకన్న డిమాండ్



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 3(విజన్ ఆంధ్ర) : ఈ రోజు మహబూబాబాద్ మున్సిపాలిటీ 1వ వార్డు ఈదుల పూసపల్లిలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో 1వ వార్డులో ఉన్న స్థానిక సమస్యలు వెంటన్నే పరిష్కరించాలని కోరుతూ స్థానిక వార్డు కౌన్సిలర్ దుపటి స్మందన వినాయ్ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది...

ఈ సందర్భంగా లిసిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గౌని వెంకన్న మాట్లాడుతూ, మహబూబాబాద్ మున్సిపాలిటీ 1వ వార్డు పరిధిలో ప్రజలు అనేక సమస్యలతో స తమతము అవుతున్నారని అన్నారు... వార్డులో కోతులు కుక్కలా బెడదా చాలా తీవ్రంగా ఉన్నదని చిన్న పిల్లలమీద దాడులు చేసి గాయపరుస్తూ నేరుగా ఇండ్లలోకి వస్తున్నాయని బజారులో వెళ్లాలంటేనే ప్రజలు బయప్రంతులకు గురి ఔతున్నారని వెంటన్నే మున్సిపాలిటీ అధికారులు జోక్యం చేసుకొని కోతుల కుక్కలను నివారణకు తాగు చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. వార్డుల్లో స్మశాన వాటిక లేక చనిపోయిన మృత దేహాలను ఎటు తీసుకెళ్లలో అర్ధంకాక స్మశాన వాటిక లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు రెవిన్యూ అధికారులతో సర్వే చేపించి ప్రభుత్వ 2ఎకరాల భూమినిసేకరించి ఇవ్వాలని స్మశాన వాటిక నిర్మాణానికి 50లక్షల రూపాయలు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు మన వార్డులో సుమారు 3000 మంది ప్రజలు ఉండి బతుకమ్మ ఘాటు లేక మహిళా మణులు ఆడపడుచులు ఆడుకోవటానికి అట స్థలం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక వార్డు కౌన్సిలర్ చొరవ తీసుకొని వీ, మీరూ ల సహాయ సహకారములతో బతుకమ్మ ఘాటుకు స్థలం సేకరణకోసం చేసి నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరి చెయ్యాలని అన్నారు లేని యెడల వార్డు ప్రజలతో సంభందించిన అధికారుల కార్యాలయాలు ముట్టడి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో దుగ్గి లక్ష్మి నారాయణ. నరిగే శ్రీనివాస్. తమ్మల్లా విజయ్. పల్లా ప్రభాకర్ రెడ్డి. బోయిన అశోక్. పుట్ట సర్వేశ్వర్. కమ్మళ్ళ రంజిత్ తదితరులు పాల్గున్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి..

- నవంబర్ 6 చివరి గడువు.. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 3(విజన్ ఆంధ్ర) తొర్రూర్ డివిజన్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో, పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, NSUI నాయకులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వీలైనంత ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పిస్తూ, ఓటరు నమోదు ప్రక్రియలో ఎవరూ వెనుకబడిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఓటరు నమోదు కోసం గడువు సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం



ముధోల్, నవంబర్ 3: (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.మంగళవారం ముధోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించి, శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాని స్థానంలో నూతన అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యతో పాటు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఐదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా ముచ్చటించారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. తమ స్నేహితుల్లో ఎవరైనా పాఠశాలకు రాకపోతే వారిని కూడా బడికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు లెక్కలు సులభంగా అర్థమయ్యేలా పలు మెలకువలు నేర్పించి, వారితో గణిత సమస్యలను పరిష్కరింపజేశారు. అలాగే ఇంగ్లీష్ పదాలను తిరగేసి చదివించారు. విద్యార్థుల ప్రతిభను చూసి కలెక్టర్ అభినందించారు. ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా అందజేశారు.ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థుల ప్రతిభపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలువేయాలనిఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవకుమార్, డీఎల్పీవో లక్ష్మణ్, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లకుడారం బాధిత కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత



కుకునూరుపల్లి, నవంబర్ 03,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన ఏల మధు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ శిల్ప నర్సింలు, బ్యాంకు మేనేజర్ చేతుల మీదుగా ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శిల్ప నర్సింలు మాట్లాడుతూ, బీమా పథకాలు ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బ్యాంకు మిత్ర, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆదర్శ కళాశాల హాస్టల్లో అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీ



టేక్మాల్ నవంబర్ 3 విజన్ ఆంధ్ర : తెలంగాణ ఆదర్శ కళాశాల టేక్మాల్ హాస్టల్లో ఒక అసిస్టెంట్ కుక్ పోస్టును భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు తెలిపారు. ఈ పోస్టుకు నెలకు రూ. 6,500 వేతనం చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 4వ తేదీన కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

మల్లంపల్లిని వీడినా.. ప్రజల గుండెల్లో చెరగని స్థానం!

- ప్రజల గుండెల్లో చెరగని స్థానం!

-వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ సహదేవ్ సేవలకు ప్రశంసలు

-బదిలీపై వెళ్లిపోయినా.. ఆయన చేసిన సేవలను మర్చిపోలేకపోతున్న పశుపోషకులు

- అధికారి అంటే ఇలా ఉండాలంటూ ప్రశంసలు



మల్లంపల్లి నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): కొందరు అధికారులు విధులు నిర్వహించి వెళ్లిపోతారు.. మరికొందరు మాత్రం తమ సేవలతో ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతారు. ఈ రెండో కోవకు చెందిన వ్యక్తిగా మల్లంపల్లిలో పనిచేసిన వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ సహదేవ్‌ను స్థానిక ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

మల్లంపల్లిలో విధులు నిర్వహించిన సమయంలో పశుపోషకులకు అందుబాటులో ఉంటూ, పశువుల ఆరోగ్య సమస్యలపై స్పందిస్తూ తనదైన సేవాభావాన్ని చాటుకున్నారు. పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వారి నమ్మకాన్ని సంపాదించుకున్నారు.

పశువులే జీవనాధారంగా బతుకుతున్న ఎన్నో కుటుంబాలకు పశువుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం. అలాంటి సమయంలో సహదేవ్ అందించిన వైద్య సహకారం, పశుపోషకులతో ఆయన కలుపుగోలుతనం ప్రజలకు మరింత చేరువ చేశాయి. అందుకే ఆయన మల్లంపల్లిని వీడి వెళ్లిపోయినా, ఆయనతో ఉన్న అనుబంధాన్ని స్థానికులు ఇంకా గుర్తు చేసుకుంటున్నారు.

అధికారుల బదిలీలు ప్రభుత్వ ఉద్యోగాల్లో సహజమే. కానీ ఒక అధికారి వెళ్లిపోయిన తర్వాత కూడా ప్రజలు ఆయన సేవలను గుర్తు చేసుకుంటున్నారంటే, ఆయన పనితీరు ఎంతటి ప్రభావాన్ని చూపిందో అర్థం చేసుకోవచ్చు.

మల్లంపల్లి ప్రజల మాటల్లో చెప్పాలంటే.. అధికారి వెళ్లిపోయారు.. కానీ ఆయన చేసిన సేవలు మాత్రం మాతోనే ఉన్నాయి.

పదవి వల్ల గుర్తింపు రాదు.. ప్రజలకు చేసిన సేవల వల్లే నిజమైన గౌరవం వస్తుంది. వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ సహదేవ్ అందుకు నిదర్శనంగా నిలిచారు.

నవంబర్‌లో దివ్యాంగులకు యుడిఐడి, సదరం (యూడిఐడి,సదరం) వైద్య శిబిరాలు

నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని దివ్యాంగుల కోసం నవంబర్ 2026 నెలలో యుడిఐడి సదరం (యూడిఐడి,సదరం) ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (ణ=ణూ) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరాలన్నీ మంచిర్యాలలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (++ఎ) లో జరగనున్నాయి.

వైద్య శిబిరాల వివరాలు:

నవంబర్ 04, 05, 10, 13, 23 లోకోమోటర్, ఆర్థో (ఎముకలు, కండరాల సంబంధిత లోపాలు)

నవంబర్ 11 తక్కువ దృష్టి, దృష్టి లోపం, థలసేమియా

నవంబర్ 17 కొడవలి కణం, సికిల్ సెల్ వ్యాధి

నవంబర్ 18 మానసిక అనారోగ్యం, మేధో వైకల్యం (Mental Health, Intellectual Disability)

నవంబర్ 26, 27 వినికిడి లోపం, మాట్లాడటం మరియు భాషా లోపం (Speech, Hearing Impairment)

గతంలో మీ–సేవా కేంద్రాల ద్వారా అక్టోబర్ 31, 2026 వరకు UDID/SADAREM పోర్టల్‌లో కొత్తగా నమోదు చేసుకున్న అర్హులైన దివ్యాంగ అభ్యర్థుల ఫోన్ నంబర్లకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో నిర్ణీత తేదీల్లో మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు కోరారు.

సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి, రైతులను ఆదుకోవాలి

- గౌరవెల్లి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి సాగునీరు అందించాలి

- మంద పవన్, సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 3 : కరువు పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని,సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిద్దిపేట జిల్లా సిపిఐ కార్యదర్శి మంద పవన్ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం రోజున అక్కన్నపేట మండలంలోని కుందన్‌వానిపల్లి, చౌటకుంట తండా, గౌరవెల్లి గ్రామాల్లో ఎండిపోయిన వరి పంటలను సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ సీపీఐ నాయకులు, కార్యకర్తల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను,ఆవేదనను తెలుసుకున్నారు. మంద పవన్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు చేతికందక పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అక్కన్నపేట మండలంలోని పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అక్కన్నపేట్ మండలానికి ప్రత్యేక



నిధి కేటాయించి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.అదేవిధంగా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గౌరవెల్లి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అనంతరం బొడిగేపల్లి గ్రామాన్ని కూడా సందర్శించి అక్కడి పంటల వరిస్థితులను, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితులను పరిశీలించి, వారికి అండగా నిలవాలని మంద పవన్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ముల భాస్కర్,ఎడల వనేశ్, జేరిపోతుల జనార్ధన్, సీపీఐ నాయకులు కొయ్యడ కొమురయ్య, ఎగ్గొజు సుదర్శన చారి,గౌరవెల్లి ఉపసర్పంచ్ మాచర్ల శ్రీనివాస్,మంద శ్రీనివాస్, అన్నాడి భాస్కర్ రెడ్డి,బైరి శ్రీను,లావుడ్య చెంద్రు నాయక్, బైరి సంపత్, ఎష్ట తిరుపతి,ఏఐఎస్ఎఫ్ నాయకులు వేల్పుల ప్రసన్న కుమార్,బత్తుల రఘు,లింగంపెల్లి మదన్,బోయిని నరేశ్,టి మహేష్,మాచర్ల శ్రీకాంత్,శ్రీజన్,కొమ్ముల అనిల్,శివ,తదితరులు పాల్గొన్నారు..

చౌటకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కథక్ నృత్య ప్రదర్శన

'విరాసత్ -- 2026' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భారతీయ శాస్త్రీయ నృత్యంపై అవగాహన



చౌటకూర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయ కళలు, సంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు 'స్పిక్ మెకే' సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి జిల్లా చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కథక్ నృత్య ప్రదర్శన నిర్వహించారు.

'విరాసత్ -- 2026' కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి ఆర్తి శంకర్ విద్యార్థులకు కథక్ నృత్యంపై ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడంతో పాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కథక్ నృత్య విశిష్టత, దాని ప్రాచీన చరిత్ర, భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయంలో దాని ప్రాముఖ్యతను ఆమె ప్రదర్శన ద్వారా వివరించారు. నృత్యంలోని విభిన్న హావభావాలు, లయ, తాళం, పాద విన్యాసాలను ప్రదర్శిస్తూ విద్యార్థులకు ఈ కళారూపంపై సమగ్ర పరిజ్ఞానాన్ని అందించారు. పాఠ్యాంశాలతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవం, అవగాహన పెరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అనురాధ, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (++ఎ) ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం సందర్శించి, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలోని పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, కిచెన్‌ను తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న వైద్య సదుపాయాలు, మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.

అనంతరం చిన్నపిల్లల ఎన్ఐసీయూ (జష్ట్రఅశ్రీఎ చీ×జఖ) కేంద్రాన్ని సందర్శించి, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, చికిత్సా సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని కూడా సందర్శించి, దివ్యాంగులకు చేపడుతున్న వైద్య పరీక్షలు, అంగవైకల్య నిర్ధారణ ప్రక్రియ, శిబిరంలో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. అర్హులైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం



సేవలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రోగులకు నాణ్యమైన ఆహారంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంగా అజ్మీరా తదితరులు ఉన్నారు

ప్రభుత్వ, పంచాయతీ భూముల హద్దులు గుర్తించాలి

- తహసీల్దార్‌కు వినతి

- సర్వే నంబర్లు 21, 22, 36, 1503, 1632 లపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలి

- భూ రికార్డులను సమన్వయం చేసి సమగ్ర సర్వే నిర్వహించాలి: సర్పంచ్ పార్కల రాంరెడ్డి డిమాండ్



చౌటకూర్ నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): గ్రామ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ, గ్రామ పంచాయతీ భూముల వివరాలను పరిశీలించి, వాటికి అధికారికంగా హద్దులు నిర్ణయించాలని కోరుతూ చౌటకూర్ ప్రజాప్రతినిధులు స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో) అనుదీప్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పార్కల రాంరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 21, 22, 36, 1503, 1632లలో గల ప్రభుత్వ మరియు గ్రామ పంచాయతీ భూములకు సంబంధించి సమగ్ర వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. ఆయా సర్వే నంబర్లలో భూముల విస్తీర్ణం, సరిహద్దులు, ప్రస్తుత వినియోగం మరియు వాటి స్థితిగతులను స్పష్టంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ రికార్డులు, గ్రామ పంచాయతీ రికార్డులను పరస్పరం సమన్వయం చేసుకొని సమగ్ర సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ, పంచాయతీ ఆస్తుల వివరాలను అధికారికంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు, ఆక్రమణలు తలెత్తకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించి, హద్దులు నిర్ణయించడంతో పాటు పూర్తి స్థాయి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్కల రాంరెడ్డితో పాటు వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, అభిలాష్, మంగలి బాలు, నాయకులు మల్లేశం, ఆకుల బాలు తదితరులు పాల్గొన్నారు.

కురవి మండలంలో ఆర్టీఏ కొరడా..

- బడి పిల్లల వాహనాలపై ప్రత్యేక తనిఖీలు!

- ఓవర్‌లోడ్ ఆటోలు సీజ్..

- సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా బడి పిల్లలను తరలించే ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలు, పాఠశాల బస్సులపై రవాణా శాఖ అధికారులు వరుసగా రెండో రోజు తనిఖీలు కొనసాగిస్తున్నారు. కురవి మండల కేంద్రంలో వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) శంకర్ నాయక్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకుంటున్నారు.

ఓవర్‌లోడ్ వాహనాలు సీజ్

విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలతో పాటు సరైన పత్రాలు లేని వాహనాలపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆర్‌సీ, ఎఫ్‌సీ, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నారు. పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా వాహన యజమానులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు.

తల్లిదండ్రులకు విజ్ఞప్తి

తల్లిదండ్రులు తమ పిల్లలను ఓవర్‌లోడ్ ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాల్లో పాఠశాలలకు పంపించవద్దు. వాహనంలో పరిమితికి మించి పిల్లలను ఎక్కిస్తున్నారా? డ్రైవర్‌కు సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఉందా? వాహనానికి అవసరమైన పత్రాలు ఉన్నాయా? అనే విషయాలను పరిశీలించాలి. పిల్లలను సురక్షితంగా పాఠశాలకు పంపించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత.

పాఠశాలల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలి

పాఠశాలలకు విద్యార్థులను తీసుకువచ్చే ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలు, ఇతర రవాణా వాహనాలకు అవసరమైన అన్ని పత్రాలు ఉన్నాయో లేదో యాజమాన్యాలు తప్పనిసరిగా తనిఖీ చేయాలి. డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉందో లేదో నిర్ధారించుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాహనాలకే విద్యార్థులను తరలించే బాధ్యత అప్పగించాలి. విద్యార్థుల భద్రతను విస్మరించవద్దని సూచిస్తున్నారు.

వర్షాకాలంలో మరింత అప్రమత్తత అవసరం

వర్షాల సమయంలో కరకట్టలు, చెరువు కట్టలు, బురద రహదారులు, జారుడు మార్గాల్లో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షం కారణంగా టైర్లు జారిపోయే ప్రమాదం ఉంది. వాహనం అదుపు తప్పడం, బ్రేకులు సరిగా పనిచేయకపోవడం వంటి పరిస్థితులు ఎదురుకావచ్చు. ముఖ్యంగా బడి పిల్లలను తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లు వేగాన్ని తగ్గించి, రహదారి పరిస్థితులను గమనిస్తూ ప్రయాణించాలి.

ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, ఖాసీం, సుందర్‌లాల్ పాల్గొని వాహనాలను తనిఖీ చేస్తూ నిబంధనలపై అవగాహన కల్పించారు.

విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా రవాణా నిబంధనలు పాటించాలని, తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, వాహన యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రవాణా శాఖ అధికారులు సూచిస్తున్నారు.



రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

పెద్ద శంకరంపేట్, నవంబర్ 3: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో డీసీసీబీ ఆధ్వర్యంలో, కమలాపూర్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం గ్రేడ్–ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2,461, సాధారణ రకం ధాన్యానికి రూ. 2,441 చెల్లించనున్నట్లు వెల్లడించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు సకాలంలో మద్దతు ధర అందేలా అధికారులు, సొసైటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డీసీసీబీ అధికారులు, సొసైటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల మెరుగుదలకు చర్యలు

- నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి ఉన్నతాధికారులతో సంప్రదింపులు

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ముధోల్, నవంబర్ 03: విజన్ ఆంధ్ర : ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.మంగళవారం ఆయన ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సంఖ్య, రోజువారీగా చికిత్స కోసం వస్తున్న రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు.అనంతరం రక్త పరీక్షల విభాగం, మందుల గది, ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి భవనం పురాతనమైనదని గుర్తించిన కలెక్టర్, మార్చురీ (శవాగారం) నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతామని పేర్కొన్నారు.

ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, సూపరిండెంట్ అనిల్.తహసీల్దార్ శ్రీలత, డి ఎల్ పి ఓ లక్ష్మణ్. ఎంపీడీవో ఎంపీవో సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి సర్పంచ్ అండ

- మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత



దౌల్తాబాద్,నవంబర్ 3(విజన్ ఆంధ్ర): మండలంలోని మహమ్మద్ షాపూర్ గ్రామానికి చెందిన చిన్నలచ్చి కావేటి మల్లయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం దుఃఖంలో ఉన్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గంధం ముత్యాలు మానవత్వంతో స్పందించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 50 కిలోల బియ్యంతో పాటు రూ.5 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మల్లయ్య మృతి పట్ల సర్పంచ్ గంధం ముత్యాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయి కష్టాల్లో ఉన్న కుటుంబానికి తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తన పరిధిలో సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.ప్రజాప్రతినిధిగా పదవిలో ఉండటమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటమే నిజమైన సేవ అని ఆయన చాటిచెప్పారు.

హుస్నాబాద్‌లో జనవాసాల్లో బాణాసంచా విక్రయాలా?

- నిబంధనలు భేకాతర్

- ప్రజల భద్రత గాలికి?

- ప్రమాదాలు జరుగక ముందే అధికారుల పర్యవేక్షణ చేపట్టాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో దీపావళి పండుగ నిబంధనలు అమలు అవుతున్నాయా? ప్రజల భద్రతకు భరోసా ఏది? అనుమతులతోనే బాణసంచా విక్రయాలు జరుగుతున్నాయా అన్న ఆరోపణలపై అధికారులు స్పందించేది ఎప్పుడు అనే ఆరోపణలు వస్తున్నాయి. హుస్నాబాద్ పట్టణంలో జనవాసాల్లో,పాఠశాలలు పెట్రోల్ బంకులు ఉన్న ప్రాంతంలో దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా దుకాణాలకు అనుమతి ఇవ్వడంపై ప్రస్తుతం ఇవే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.దీపావళి పండగల నేపథ్యంలో బాణాసంచా దుకాణాల విక్రయదారులు సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు అవసరమైన అనుమతులతొ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రమాదాలు జరగకుండా దుకాణాలు ఏర్పాటు చేయాలని పోలీసులు సూచిస్తున్నప్పటికీ పట్టణంలో కొందరు వ్యాపారులు నిబంధనలు పాటించకుండా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.హోల్సేల్ దుకాణాల నుంచి బాణాసంచా దుకాణాలు జనవాసాల్లో ఏర్పాటు చేయడంపై సరఫరా స్థానికంగా చర్చ జరుగుతుంది.

జనావాసాల మధ్య విక్రయాలు ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు? బాణాసంచా విక్రయాలు, నిలువలు అగ్ని ప్రమాదాలకు దారి తీసే ప్రమాదం ఉన్నందున భద్రత నిబంధనలు పాటించడం అత్యంత కీలకము. ముఖ్యంగా జనావాసాల మధ్య రద్దీ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంది. ఏదైనా అనుకొని ప్రమాదం జరిగి ప్రాణ, ఆస్తి నష్టం సంభవిస్తే బాధ్యత ఎవరిది నిబంధనలకు అనుగుణంగా అనుమతులు పొందిన దుకాణాల్లోని విక్రయాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై లేదా? అనుమతులు లేకుండా విక్రయాలు జరుగుతున్నాయి అన్న ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. బాణాసంచా విక్రయాల కోసం అనుమతులు తప్పనిసరి అని పోలీసులు స్పష్టం చేస్తున్న నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన దుకాణాలు జనావాసాల మధ్య ఉన్నాయన్న ఆరోపణలల్లో వాస్తవం ఎంత? సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లగించిన వారిపై చర్యలు తీసుకున్నారా? అన్నది తేలాల్సి ఉంది. అనధికార విక్రయాలు జరుగుతున్నాయి అనేది ఆరోపణలు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడానికి కారణం ఏమిటి? మరి అధికారుల మద్దతిస్తున్నారా లేక స్థానిక ప్రజాపతినిధులు రాజకీయ నాయకులు మద్దతిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు .ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులనుంచి స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. అలాగే అనుమతులు ఉన్న జనవాసాల్లో కాకుండా దూరంగా ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల ప్రాధాన్యతపై విద్యార్థులకు

అవగాహన



జన్నారం, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : ఎన్నికల ప్రాధాన్యతపై తహసీల్దార్ బక్కయ్య విద్యార్థులకు అవగాహన కల్పించి క్విజ్ పోటీలను నిర్వహించా రు .ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా మంగ ళవారం రోజున జన్నారం మండలంలోని కిష్టపూర్ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ బక్కయ్య ఆధ్వ ర్యంలో విద్యా ర్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటు హ క్కు ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రాధాన్యత పలు అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం తహ సీల్దార్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్క రు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అదే విధంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ వేంకటేశం, జిపిఓ సుధాకర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలపై మళ్లీ ఆశలు

- బెల్లంపల్లిలో రీసర్వే ప్రారంభం

- ఎన్ఓసీ నిబంధనతో స్థానికుల్లో ఆందోళన

బెల్లంపల్లి నవంబర్ 3 విజన్ ఆంధ్ర : సింగరేణి ప్రాంతంలో ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో జీవో 76 కింద బెల్లంపల్లి పట్టణంలో సుమారు 3 వేల నుంచి 4 వేల మందికి పట్టాలు మంజూరైనప్పటికీ, వివిధ కారణాలతో పంపిణీ ప్రక్రియ పూర్తికాలేదు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు ఈ సమస్యను ప్రస్తావించడంతో రెవెన్యూ అధికారులు రీసర్వే చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి నివాసితుల వివరాలు సేకరిస్తున్నారు.

అయితే సింగరేణి క్వార్టర్లు, సంస్థ స్థలాల్లో నివసిస్తున్న వారు యాజమాన్యం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) పొందాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఏళ్లుగా అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ఈ నిబంధనతో పట్టాల మంజూరుకు ఆటంకాలు ఏర్పడతాయేమోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ, సింగరేణి అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్హులైన వారిని గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్ఓసీ నిబంధనపై స్పష్టత ఇచ్చి, అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బెల్లంపల్లిలో ఇళ్ల పట్టాల కోసం రీసర్వే ప్రారంభం

- 5,480 దరఖాస్తుల 15 రోజుల్లో సర్వే పూర్తి పూర్తి చేపడతాం సబ్ కలెక్టర్

బెల్లంపల్లి నవంబర్ 3 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం తీపికబురు అందించింది. జీవో నంబర్లు 76, 59 ప్రకారం పట్టణంలో ఇళ్ల పట్టాల మంజూరుకు సంబంధించి రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియను ప్రారంభించారు. గతంలో పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న పెండింగ్ లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్, మాట్లాడుతూ..

బెల్లంపల్లి పట్టణంలో ఇళ్ల పట్టాల కోసం మొత్తం 5,480 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, నివాసాల స్థితిగతులు, దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. సర్వే ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

తహశీల్దార్ కృష్ణ మాట్లాడుతూ

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల పట్టాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎన్నో ఏళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న



కుటుంబాలకు ఈ సర్వేతో ఆశలు చిగురిస్తున్నాయి. సర్వే సమయంలో దరఖాస్తుదారులు అధికారులకు అవసరమైన వివరాలు అందించి సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రమేష్ మురళి, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్ధరాత్రి ఆపదలో ఆపద్బాంధవుడిగా గడ్డం సుభాష్

- సొంత వాహనంలో గర్భిణీని ఆసుపత్రికి తరలింపు.. పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

- ప్రజాసేవే లక్ష్యంగా మరోసారి చాటిన సేవాభావం

ముధోల్, నవంబర్ 03: (విజన్ ఆంధ్ర) : ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ముధోల్‌కు చెందిన సామాజిక సేవకుడు గడ్డం సుభాష్ మరోసారి నిరూపించారు. అర్ధరాత్రి సమయంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న రాధిక అనే నిండు గర్భిణీని ఆసుపత్రికి తరలించేందుకు ఎలాంటి వాహనం అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు గడ్డం సుభాష్‌ను సంప్రదించారు.

విషయం తెలుసుకున్న సుభాష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే తన సొంత వాహనంలో గర్భిణీని భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలై అధిక మొత్తంలో ఖర్చు చేసుకోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని భరోసా కల్పించారు.

అనంతరం భైంసా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, ఆయన వెంటనే స్పందించి విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందికి గర్భిణీ పరిస్థితిని వివరించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మొదటి కాన్పు కావడంతో వైద్యులు తొలుత సాధారణ ప్రసవానికి ప్రయత్నించారు. అనంతరం వైద్యుల నిర్ణయం మేరకు సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించగా రాధిక పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గర్భిణీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గడ్డం సుభాష్ చేసిన సహాయాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించిన డాక్టర్ కాశీనాథ్‌తో పాటు విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రాత్రింబవళ్లు తేడా లేకుండా అత్యవసర సమయాల్లో తన సొంత వాహనంతో రోగులకు సహాయం చేస్తున్న గడ్డం సుభాష్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

గతంలోనూ అనేక సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు తన సొంత వాహనంలో ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తూ సుభాష్ ప్రజలకు అండగా నిలిచారు. ఆయన సేవలు



స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి.పదవులు ఉంటేనే ప్రజాసేవ చేయాలనేది కాదు.. సేవా భావం ఉంటే ఎప్పుడైనా, ఎక్కడైనా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవవచ్చని గడ్డం సుభాష్ తన సేవా కార్యక్రమాల ద్వారా చాటిచెబుతున్నారు. ప్రజాసేవే తన లక్ష్యమని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.



అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవ గాహన

జన్నారం, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అగ్నిమావక శాఖ అధికా రులు అవగాహన కల్పించారు. మంగళవారం రో జున జన్నారం మండలకేంద్రంలోని జయరాణి ఇం గ్లీష్ మీడియం పాఠశాలలో అగ్నిమాపక శాఖ అధి కారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్ర మాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవ హరించాలి, ప్రథమ చికిత్స, అత్యవసర సమయం లో చేయాల్సిన చర్యలను వివరించారు. గ్యాస్ లీకేజీ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగే ప్రమా దాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, అగ్నిమాపక సిబ్బంది, ఉ పాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య...



బెల్లంపల్లి నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నర్రా కిరణ్ సతీమణి వేదశ్రీ, బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నూనె సమ్మయ్య, సదానందం తండ్రి ఎర్రయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంగళవారం వారి నివాసాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యంగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు కొత్తపల్లి మహేందర్, నాయకులు కర్రె శంకర్, గంధం తిరుపతి, పాయవేణి మల్లేష్, పనస గణేష్, ఆట్కపురం బాపు, అడిగి వెంకటేశ్వర్లు, కారుకూరి తిరుపతి, ఆకుల లచ్చయ్య, పెట్టం రాయమల్లు, నర్రా వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

'దుకాణాలకు అనుమతులు తప్పనిసరి'

-కమిషనర్ మురళి కృష్ణ



రామకృష్ణాపూర్, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో దీపావళి వండుగ నందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసే బాణానంచా దుకాణాలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దుకాణాల అనుమతుల కోసం స్థలం సంబంధించిన మ్యాప్,తాత్కాలిక జీఎస్టీ రిజిస్ట్రేషన్,వాణిజ్య పన్నులు, అగ్నియాపకా,విద్యుత్,పోలీస్ అనుమతులు పొందాలని సూచించారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గొడుగుపల్లిలో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

- చిన్నారులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం



దౌల్తాబాద్,నవంబర్ 3(విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు బాల్యదశ నుంచే నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిలో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమని గొడుగుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి, మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు అన్నారు. దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలను సర్పంచ్ మద్దెల వనజ స్వామి,మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు ప్రాథమిక విద్యకు ముందే పాఠశాల వాతావరణాన్ని పరిచయం చేయడం ద్వారా వారిలో క్రమశిక్షణ, సామాజిక స్పృహ, సృజనాత్మకత, నేర్చుకోవాలనే ఆసక్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. ఆటపాటలతో కూడిన బోధన ద్వారా చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి ప్రీ ప్రైమరీ విద్య దోహదపడుతుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను చిన్న వయస్సు నుంచే పాఠశాలకు పంపించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామంలో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభంతో గ్రామంలోని చిన్నారులకు విద్యాభ్యాసానికి మెరుగైన అవకాశం అందుబాటులోకి రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, పాఠశాల ఉపాధ్యాయులు మనోజ్, శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సట్ట లింగం,నల్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి భాను శేఖర్ రెడ్డి,నల్ల మల్లేష్,మైపాల్ రెడ్డి,అంగన్‌వాడీ టీచర్లు రేఖ, నాగరాణి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి బాణసంచా విక్రయాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

- కాటారం సబ్ డివిజన్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌డీపీఓ సూర్యనారాయణ



కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): దీపావళి పండుగను పురస్కరించుకొని కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఏ. సూర్యనారాయణ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దీపావళి పండుగకు సంబంధించి బాణసంచా విక్రయించే వ్యాపారస్తులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు.
కాటారం సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాలు, మండల కేంద్రాల్లో బాణసంచా విక్రయ స్టాళ్లు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు ముందుగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పోలీస్ శాఖ నుంచి ఎన్ఓసీ, అగ్నిమాపక శాఖ అనుమతి, వాణిజ్య పన్నుల శాఖ నుంచి జీఎస్టీ రిజిస్ట్రేషన్, విద్యుత్ శాఖ అనుమతి, గ్రామపంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎంత చిన్న మొత్తంలో బాణసంచా విక్రయించినా అన్ని అనుమతులు పొందిన తర్వాతే స్టాళ్లు ఏర్పాటు చేసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు బాణసంచా కాల్చే సమయంలో తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా జరుపుకోవాలని ఎస్‌డీపీఓ ఏ. సూర్యనారాయణ కోరారు.

కాంగ్రెస్ నాయకునికి నివాళు లర్పించిన పార్టీ శ్రేణులు



జన్నారం, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సాగౌడ్ మృతి పట్ల పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతికి గురయ్యారు. జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకుడు మోత్కూరి నర్సగౌడ్ (75) మంగళవారం రోజున మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ముజఫర్ అలీ ఖాన్, గ్రామ సర్పంచ్ సక్రు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోడేటి మల్లేష్ గౌడ్, ఉ పాధ్యక్షుడు న త్తయ్య, మాజీ ఎంపీటీసీలు శేషారావు, , పోషగౌడ్ పార్టీ నాయకులు బాలగౌడ్‌లు నర్సాగౌడ్ మృత దేహానికి కాంగ్రెస్ కండువా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారిని కలిసిన బిజెపి నాయకులు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : ప్రజాస్వామ్య రక్షిద్దాం అరాచక వాదాన్ని అంతం చేద్దాం తెలంగాణ బిజెపి ఇన్చార్జి సునీల్ బన్సిల్ గారి మహా పాదయాత్రకి నిర్మల్ కి బయలు దేరిన మన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని మార్గమధ్యలో ఆర్మూర్ లో సన్మానించి వారితో నిర్మల్ పాదయాత్రకి బయలుదేరిన పైడి రాకేష్ రెడ్డి బిజెపి ఆధ్వర్యంలో నిర్మల్లో నిర్వహించే పాదయాత్రకు కేంద్ర శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఆర్మూర్ పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి చాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎం ఉదయ్ గౌడ్ కార్యకర్తలు బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముథోల్‌లో ఆసుపత్రి నూతన భవన నిర్మాణం పూర్తి చేయాలి



ముథోల్, నవంబర్ 03: (విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన ముథోల్‌లో అసంపూర్తిగా నిలిచిపోయిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం ముథోల్‌లోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2022లో 30 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినప్పటికీ, వివిధ కారణాలతో నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని తెలిపారు. దీంతో ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయితే ముథోల్‌తో పాటు బాసర, తానూర్ తదితర పరిసర మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఖరీదైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని వివరించారు.

అదేవిధంగా ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం సౌకర్యం లేకపోవడంతో ముథోల్, బాసర తదితర మండలాల ప్రజలు పోస్టుమార్టం కోసం భైంసాకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని అసంపూర్తిగా నిలిచిపోయిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయడంతో పాటు, ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో ముథోల్ సర్పంచ్ షబానా బేగం ఎజాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బషీర్, డీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి విఠల్ కాంబ్లే, వార్డు సభ్యుడు సాయినాథ్ తదితర స్థానిక నాయకులు ఉన్నారు.

జన ఆవాసాల మధ్య ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్

- జన ఆవాసాల మధ్య ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్

- వెంటనే ఎత్తివేయాలి జాయింట్ యాక్షన్ కమిటీ జె ఎ సి,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 3 (విజన్ ఆంధ్ర బ్యూరో): నాటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2001 సంవత్సరంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఉప్పల్, కాప్రా, అల్వాల్ మున్సిపాలిటీల వ్యర్థాలను జవహర్ నగర్ లో వేయడానికి 330 ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని కేటాయించింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని విస్తృతపరిచి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న చెత్త నంతటిని జవహర్ నగర్ కు తరలించడం మొదలు పెట్టింది. అలా మొదలైన చెత్త రవాణా హైదరాబాద్ మహానగరంలో ఉన్న చెత్తాచెదారం మొత్తం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు చేరడం మూలంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ గోల్కొండ కోటను తలపించేలా నేడు దర్శనమిస్తుంది. 350 ఎకరాల నుండి 400 ఎకరాల విస్తీర్ణంలో 1.4 కోట్ల టన్నుల చెత్త పేరుకుపోయింది . రోజువారి వ్యర్థాలు హైదరాబాదు నలుమూలల నుండి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు సుమారుగా ఎనిమిది వేల నుండి పదివేల టన్నుల ఘన వ్యర్థాలు చేరుతున్నాయి. కాలుష్య వ్యర్థాలు పెరగడం మూలంగా ప్రపంచంలోనే అత్యధిక మిథైన్ వాయువులు విడుదల చేస్తున్న అత్యంత ప్రమాదకరమైన కాలుష్యకారకంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ రూపాంతరం చెందింది . ప్రపంచవ్యాప్తంగా మొదటి నాలుగు స్థానాలలో మొదటిది బ్యూనస్ ఎయర్స్ (అర్జెంటీనా) రెండవది జకార్త (ఇండోనేషియా) మూడవది (కౌలాలంపూర్) ఆ తర్వాత నాలుగవది మన దేశంలోనే జవహర్ నగర్ డంపింగ్ యార్డ్. ప్రపంచంలోనే అత్యధిక మిథైల్ విష వాయువులను విడుదల చేస్తున్న కేంద్రాలలో నాలుగవ స్థానంలో నిలిచింది. అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా లాస్ ఏంజెల్స్, సాటిలైట్ డేటా ఆధారంగా నిర్వహించిన అనేక పరిశోధనలో ఈ అత్యంత భయంకరమైన విషయం తేటతెల్లమైంది. మిథైన్ వాయువు సగటున గంటకు 5.9 టన్నుల నిత్యం వాయువును వాతావరణంలోనికి విడుదల చేస్తుంది. ఒక్కొక్కసారి అది గరిష్టంగా గంటకు 11.1 టన్నుల వరకు నమోదయ్యే అవకాశం ఉంటుంది . ఇంతటి ప్రమాదకరమైన అత్యంత



విషపూరితమైన జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ జనావాసాల మధ్య ఉండడం ఎంతవరకు సమంజసం. ప్రజల మాన, ప్రాణ ప్రయోజనాల కంటే పారిశ్రామికవేత్తల లాభాలు వారి ప్రయోజనాల కోసమే అన్నట్టుగా నాటి, నేటి పాలకులు ఉన్నట్టు కనబడుతుంది. ఎందుకంటే 2009 నుండి 2012 వరకు వ్యర్థాల నిర్వహణ కోసం రాంకీ ఎన్విరా ఇంజనీర్ సంస్థతో గత జిహెచ్ఎంసి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 2012 నుండి చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వాణ కోసం చెత్త నిర్వహణ శాస్త్రీయ పద్ధతిలో రాంకీ సంస్థ బాధ్యతగా ఏనాడు వ్యవహరించలేదు. దీని మూలంగా చెత్త విపరీతంగా పెరిగి దుర్వాసన, కాలుష్యం మూలంగా గాలి నీరు భూమి అనే తేడా లేకుండా పంచభూతాలు కలుషితమైనవి. కుళ్లిపోయిన వ్యర్థాల నుండి కారే అత్యంత ప్రమాదకరమైన లీచేట్ భూమిలోకి ఇంకిపోవడం మూలంగా భూగర్భ జలాలు కలుషితమై జల కాలుష్యం పెరిగిపోతుంది . దీని మూలంగా బోరు, బావులు, నాళాలు, కాలువలు ,చెరువులు నీళ్లు కలుషితమై కనీసం నిత్యవసరల కోసం కాలకృత్యాలు కూడా తీర్చుకోవడానికి ఉపయోగపడకుండా పోయింది . భూగర్భ జలాల్లో క్లోరైడ్ లవణం సీసం, ఆర్సనిక్ మొదలైన హానికరమైన లోహాలు భూగర్భంలో పేరుకు పోతున్నాయి. ఇక్కడ నుండి వెలువడే కాలుష్యం దుర్వాసన మూలంగా చుట్టుపక్క ల పరిసర ప్రాంతాలనూ సుమారు 10 నుండి 15 కిలోమీటర్లు దూరంలో ఉన్న దమ్మైగూడ, జవహర్ నగర్, బాలాజీ నగర్, యాప్రాల్, సైనిక్ పురి ,ఇసిఐఎల్, నాగారం, రాంపల్లి, కీసర, ఘట్కేసర్ వరకు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. పాతిక వేల కుటుంబాలు , రెండు లక్షలకు పైగా ప్రజల ఆరోగ్యాలపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. స్థానిక ప్రజలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా శ్వాస కోశ, వ్యాధులు, అస్తమా, చర్మ వ్యాధులు, ఎలర్జీలు, కిడ్నీ సమస్యల బారిన పడి ప్రాణాపాయ స్థితిలోకి నెట్టబడుతున్నారు . స్త్రీలకు బ్రెస్ట్ క్యాన్సర్ , గర్భస్రావాలు జరుగుతున్నాయి. కాలుష్యం, దుర్గంధం పెరగడం మూలంగా ఈగలు, దోమలు, పందులు, కుక్కల పైరవిహారం పెరిగి డెంగు, మలేరియా, రాబిస్ వ్యాధుల బారిన పడి నరకయాతన అనుభవిస్తున్నారు. అయినా పాలకులకు పట్టింపు లేదు. కనీసం ప్రజల యోగక్షేమాల కోసం ఆరోగ్య సంరక్షణ కోసం తాత్కాలిక వైద్య రక్షణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలి. 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పెరిగిపోతున్న చెత్త భారాన్ని తగ్గించడానికి హైదరాబాద్ నగరం నలుమూలల 4 ప్రత్యామ్నాయ డంపింగ్ యార్డ్స్ ఏర్పాటు చేయాలి . శాస్త్రీయ పద్ధతిలో చెత్త నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పెంచి పటిష్టంగా నిర్వహించాలి. డంపింగ్ యార్డ్ ను ఆధునిక శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తే కాలుష్యాన్ని నియంత్రించవచ్చని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనేకసార్లు సూచన చేసిన రాంకీ సంస్థ యాజమాన్యం పెడచెవిన పెట్టింది. సంస్థ లాభాపేక్ష తప్ప పరిసర ప్రాంత ప్రజల ప్రయోజనాలను లెక్కచేయడం లేదు. ప్రభుత్వం సంబంధిత ఉన్నతాధికారులు రాంకీ సంస్థ డంపింగ్ యార్డ్ శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించే విధంగా కట్టడి చేయాలి . లేని పక్షంలో రాంకీ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసుకోవాలి. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ మూలంగా బాధితుల పక్షాన, ప్రజల పక్షాన వామపక్షాలు సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు మరియు అసోసియేషన్ సంయుక్తంగా జేఏసీగా ఏర్పడి ప్రజాభిప్రాయ సేకరణ కోసం సంతకాల సేకరణ, పాదయాత్ర, ఆందోళన ,పోరాటాలు, ధర్నాలు , సదస్సులు ,రాస్తారోకోలు నిర్వహిస్తున్న ప్రభుత్వంలో స్పందన లేదు. దున్నపోతు మీద వానపడ్డ చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) తీవ్రంగా ఖండిస్తుంది.

మట్టి తరలింపుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి

– హుస్నాబాద్ ప్రాంతంలో గుట్టలు మాయం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాలలో అక్రమంగా మట్టిని తరలిస్తు గుట్టలు మొత్తం మాయమవుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్యాక్రాంతముగా గుట్టలు తవ్వుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని మట్టి తరలిస్తే కనీసం అధికారులు ప్రభుత్వ అనుమతి తీసుకున్నారా లేదా అనేది కూడా విచారణ చేయడం లేదన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టు టెండర్ లో మట్టి అవసరం ఉంటే కాంట్రాక్టర్ మట్టి కొనుగోలు చేసుకోవాలి కానీ ప్రభుత్వ గుట్టలు తవ్వి తీసి తరలిస్తున్నారన్నారు.మట్టి తరలింపుపై ప్రశ్నినిస్తే అభివృద్ధి పనులకు అని ముసుకు వేస్తున్నారన్నారు.హుస్నాబాద్ ప్రాంతంలో కొట్లాది రూపాయల మట్టి తరలిపోయినాదని కనీసం ఇప్పటికైన అధికారులు మట్టి తరలింపుపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ప్రభుత్వ గుట్టలను కాపాడాలని కోరారు.

ప్రతి విద్యార్థి వివరాలు ప్రశస్త్ యాప్‌లో నమోదు చేయాలి

దౌల్తాబాద్,నవంబర్3(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రశస్త్ యాప్‌లో పూర్తి వివరాలను నమోదు చేయాలని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు సూచించారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రశస్త్ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, వారి అభ్యసన సామర్థ్యాలు, లోపాలను గుర్తించి యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. ఈ నెల 28లోపు ప్రతి విద్యార్థి వివరాల నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల మార్కులు, గుర్తింపు, హాజరు నమోదు, ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు వందశాతం ఉండేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు, సీఆర్పీలు గృహ సందర్శనలు చేపట్టి హాజరు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు రమేష్, జంపన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, షకీల్ పాషా, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



వర్షావాస్ ముగింపు కార్యక్రమానికి బౌద్ధ ప్రజలకు ఆహ్వానం

- భైంసా, ముధోల్, తానూర్ కుబీర్ మండలాల్లో గోడపత్రికల పంపిణీ

- ఈ నెల 6న రాంటెక్‌లో బుద్ధుని జీవిత చరిత్రపై మరాఠీలో ప్రవచనం

ముధోల్, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలో ఈ నెల 6న నిర్వహించనున్న వర్షావాస్ ముగింపు కార్యక్రమానికి బౌద్ధ ప్రజలను ఆహ్వానిస్తూ విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భైంసా, ముధోల్, తానూర్ కుబీర్ మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించి బౌద్ధ ప్రజలకు గోడపత్రికలు అందజేస్తూ కార్యక్రమానికి ఆహ్వానించారు.గత మూడు నెలలుగా రాంటెక్ గ్రామంలోని బౌద్ధ ప్రజలు వర్షావాస్ కార్యక్రమంలో భాగంగా బుద్ధుని బోధనలు, గ్రంథాలను పఠిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముగింపుగా ఈ నెల 6న విక్రమ్ శీల బుద్ధ విహార్ సమీపంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా



మహారాష్ట్రకు చెందిన పూజ్య బంతే మహా వీరో తేరో, బంతే బోధి దమ్మో హాజరై గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర, బోధనలు, సిద్ధాంతాలపై మరాఠీ భాషలో ప్రవచనం చేయనున్నారు. అనంతరం హాజరైన వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.భైంసా, ముధోల్, తానూర్ కుబీర్ మండలాలతో పాటు పరిసర గ్రామాల బౌద్ధ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు కోరారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

- చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

దౌల్తాబాద్,నవంబర్ 3(విజన్ ఆంధ్ర): విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం పరిశీలనా శక్తి సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు 2026 గోడపత్రికను మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. మూఢనమ్మకాలను తొలగించి సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక 37 ఏళ్లుగా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల, మండల స్థాయి పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఉ



పాధ్యాయులు చొరవ చూపాలని కోరారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన అవగాహన, మేధోశక్తి పెంపొందించేందుకు ఈ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల స్థాయి నవంబర్ 12,మండల స్థాయి నవంబర్ 21,జిల్లా స్థాయి నవంబర్ 28న నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి సంబరాలు డిసెంబర్ 11, 12, 13 తేదీల్లో మేడ్చల్‌లో జరుగుతాయని వెల్లడించారు.

పెద్దమల్లారెడ్డి పాఠశాలలో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం

భిక్కనూర్ , నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో రెండో రోజు ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంతో పాటు మిడ్‌లైన్ పరీక్ష సమ్మేటివ్ అసెస్‌మెంట్--1 తదితర విద్యా సంబంధిత అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా భిక్కనూర్ మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి, వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి ఎఫ్ఎల్ఎన్ బృంద సభ్యులు లాల్‌సింగ్, హరిప్రసాద్, స్వామి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమష్టి కృషి చేయాలని సూచించారు.

సీఆర్పీలు డి. స్వామి, రాజు, సంధ్య, దినేశ్ విద్యా బోధనకు సంబంధించిన వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన



కల్పించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేయడం, బోధనా పద్ధతుల్లో అవసరమైన మార్పులు చేయడం, మెరుగైన ఫలితాలు సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవడం వంటి అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో సీఆర్పీలు ఈశ్వర్, సత్యనారాయణ, మహేందర్‌తో పాటు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయుల సమష్టి కృషి ఎంతో అవసరమని సమావేశంలో పేర్కొన్నారు.



మల్లంపల్లిలో 'ఖేత్ బచావో అభియాన్'..

రైతులకు ఆధునిక సాగుపై అవగాహన!

- డ్రోన్ల ద్వారా నానో ఎరువుల పిచికారీ ప్రదర్శన..
నేల పరీక్షల ప్రాధాన్యంపై రైతులకు దిశానిర్దేశం

మల్లంపల్లి । నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు భూసారాన్ని కాపాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో మల్లంపల్లిలో మంగళవారం 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. చిట్టిపెద్ది మల్లారెడ్డి మిరప మల్చింగ్ క్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల సాగు విధానాలపై రైతులకు వివరించారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ల ద్వారా నానో ఎరువుల పిచికారీ చేసే విధానాన్ని ప్రదర్శించారు. అలాగే నేల పరీక్షలు చేయించుకోవడం, భూసారానికి అనుగుణంగా ఎరువులను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ సాగు ఖర్చులను తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. అరుణజ్యోతి, విజయభాస్కర్ రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ శ్యామరావు, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఏఈఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దండారి ఉత్సవాలకు ఆదివాసీల సన్నద్ధం

- గుస్సాడి టోపీలు.. సంప్రదాయ వాయిద్యాలతో సందడి
- లోకారికే గ్రామంలో నేటి నుంచి ప్రారంభం

గాదిగూడ, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాలకు గాదిగూడ మండలంలోని లోకారికే గ్రామంలో ఆదివాసీ గిరిజనులు సన్నద్ధమవుతున్నారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.దండారి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గుస్సాడి నృత్యాల కోసం కళాకారులు గుస్సాడి టోపీలను సిద్ధం చేసుకుంటున్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ, సంప్రదాయ వాయిద్యాలను శుభ్రం చేసి వాటిని సిద్ధం చేస్తున్నారు. ఉత్సవాల్లో వాయిద్యాల నాదంతో గ్రామంలో సందడి నెలకొననుంది.ఆదివాసీ జీవన విధానం, కళలు, ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే దండారి ఉత్సవాలు గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు గ్రామస్తులు ఉత్సవాలను ఉత్సాహంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.



ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలి

- అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు
- జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్

మెదక్, నవంబర్ 3:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి)
మంగళవారం కమిషనర్, పౌర సరఫరాల శాఖ వారి ఆదేశాల మేరకు, మెదక్ పట్టణంలోని ఆర్ష్‌దీప్ సూపర్ మార్కెట్, జి.వి. సూపర్ మార్కెట్‌తో పాటు ఇతర బియ్యం విక్రయ దుకాణాలలో మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
ఈ తనిఖీల సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలని సంబంధిత వ్యాపారులకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు.
ప్రభుత్వం సూచించిన గరిష్ట విక్రయ ధరలు:
– దీూ / ఖచీవీ బియ్యం: కిలోకు రూ. 66/–
– =చీ= / తెలంగాణ సోనా బియ్యం: కిలోకు రూ. 74/–
– ఎమీ / జీూ= బియ్యం: కిలోకు రూ. 79/–
పై ధరలకు మించి బియ్యం విక్రయించరాదని వ్యాపారులను హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన ధరలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.
ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ పి. నిత్యానందం, అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారి శ్రీ ఎం.డి. అబ్దుల్ నిస్సార్, పౌర సరఫరాల శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ తాటి నర్సింలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వి.బి.జి. రామ్ జీ పథకం కింద చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : వి.బి.జి. రామ్ జీ పథకం కింద చేపట్టిన విలేజ్ ఆర్గనైజేషన్ (వి.ఓ.) భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆహార ధాన్యాల నిల్వ గిడ్డంగులు, మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో మండలాల వారీగా వివో భవనాలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఆహార ధాన్యాల నిల్వ గిడ్డంగులు, మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులు, డివిజన్ స్థాయి అధికారులతో పనుల ప్రస్తుత స్థితి, నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులు, పెండింగ్ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వి.బి.జి. రామ్ జీ పథకం కింద చేపట్టిన నిర్మాణ పనులకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి అందిన అడ్వాన్స్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గతంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.
పనులు పూర్తయిన వెంటనే కొలతల పుస్తకాల్లో (ఎం.బి.) నమోదు చేసి, బిల్లులను సంబంధిత అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఏఈలు, డీఈలు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు తమ కార్యాలయాల్లో బిల్లులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే తదుపరి ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బిల్లుల పరిశీలన, ధ్రువీకరణ, ఎఫ్‌టీఓల జనరేషన్‌లో ఎలాంటి జాప్యం చేయకూడదన్నారు.
నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ కొన్ని మండలాల్లో నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని మండలాల్లో అధికారులు నిరంతరం బిల్లులు సమర్పిస్తూ పనులను వేగంగా పూర్తి చేస్తుండగా, మరికొన్ని మండలాల్లో పనుల పురోగతి మందకొడిగా ఉండటాన్ని ప్రశ్నించారు. పనులు పూర్తి చేసిన వెంటనే బిల్లులు సమర్పిస్తే త్వరితగతిన చెల్లింపులు జరిగే అవకాశం ఉందని, ఈ విషయాన్ని కాంట్రాక్టర్లు, సర్పంచులకు వివరించి నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు.
గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలపై సమీక్షిస్తూ, కొన్ని చోట్ల పనులు ఇంకా ప్రారంభం కాకపోవడం, మరికొన్ని చోట్ల పునాది స్థాయిలోనే నిలిచిపోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. మంజూరైన భవనాలన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పునాది, గోడల నిర్మాణం, స్లాబ్ స్థాయికి చేరుకున్న పనులను తదుపరి దశకు తీసుకెళ్లాలని సూచించారు. నిర్మాణాలకు అవసరమైన స్థల సమస్యలు, స్థానిక అభ్యంతరాలు, ఇతర అడ్డంకులను వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు.
. పాత పనులు పూర్తిచేయకుండా కొత్త పనుల కోసం ప్రతిపాదనలు పంపడం సరికాదని, ఇప్పటికే మంజూరైన పనులను ముందుగా పూర్తి చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.
వి.ఓ. భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఆహార ధాన్యాల నిల్వ గిడ్డంగుల నిర్మాణాల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. పనులు ప్రారంభించడానికి స్థల సమస్యలు, స్థానిక అభ్యంతరాలు, ఇతర ఇబ్బందులు ఉంటే సంబంధిత ఎంపీడీఓలు, తహసీల్దార్లు, సర్పంచులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. నిర్మాణాలకు అనుకూలమైన స్థలాలు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు ప్రారంభించకపోవడాన్ని సహించేది లేదని హెచ్చరించారు. చాలాకాలంగా పనులు ప్రారంభించని నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకుంటామని, అవసరమైతే మంజూరును రద్దు చేసి పనులు



చేపట్టేందుకు ఆసక్తి చూపే ఇతర గ్రామాలకు కేటాయిస్తామని తెలిపారు. మంజూరైన పనులను నిర్ణీత గడువులోగా ప్రారంభించి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.
అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
నిర్మాణ పనుల పురోగతిని కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి వారానికి ఒకరోజు నిర్మాణ ప్రదేశాలను సందర్శించి పనుల నాణ్యత, పురోగతి, కార్మికుల హాజరు, ఎదురవుతున్న సమస్యలను పరిశీలించాలని సూచించారు. పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయో గుర్తించి, అక్కడికక్కడే పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓలు నిర్వహించే సమీక్షా సమావేశాల్లోనూ నిర్మాణ పనుల పురోగతిని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు.
పనులు పూర్తయిన వెంటనే ఎం.బి.లు నమోదు చేసి, సంబంధిత బిల్లులను ఆలస్యం చేయకుండా పై అధికారులకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఈలు, డీఈలు తమ వద్ద బిల్లులను నిలిపివేయకుండా తక్షణమే పంపించాలని, నిర్మాణ పనులన్నీ వేగంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఓ నరసింహులు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టెండర్ లో కోడ్ చేసిన గుత్తేదారులు అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పు అందించాలి



మెదక్, నవంబర్ 3:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ 1076 అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కందిపప్పు వన్ కేజీ ప్యాక్ సరఫరా చేయుటకు ఆసక్తిగల ప్రభుత్వ వాణిజ్య పనుల శాఖ నందు రిజిస్టర్ అయిన మిల్లర్స్ హోల్సేల్ గవర్నమెంట్ ఏజెన్సీస్ వ్యాపారస్తుల నుండి గతంలోనే టెండర్కు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు తద్వారా ఈరోజు టెండర్ల కార్యక్రమం నిర్వహించి సమర్థత గల వ్యాపారస్తులకు నాణ్యమైన కందిపప్పు అందించేందుకు టెండర్లు దక్కించుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి హేమ భార్గవి, పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, మేనేజర్ జగదీష్, డీఈఓ రాజు, రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి సంబంధిత గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు పీఎంఎస్హెచ్ఆర్జెడ్ పాఠశాల విద్యార్థుల ఎంపిక





బెల్లంవల్లి నవంబర్ 3 విజన్ ఆంధ్ర: రాష్ట్రస్థాయి అన్మిత రగ్బీ క్రీడా పోటీలకు పీఎంఎస్హెచ్ఆర్జెడ్ రెచిని పాఠశాలకు చెందిన విద్యార్థులు మహమ్మద్ జోయా, ఐల్లా హర్షిత ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లాలోని వోక్సెన్ యూనివర్సిటీలో ఈ నెల 3, 4 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మసాడి ప్రదీప్, సర్పంచ్ పోతురాజుల రాంబాయి, ఉపసర్పంచ్ కోడిపాక భీమయ్య, ఎస్ఎంసీ చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయ బృందం, పీడీ నిట్టూరి సంతోష్కుమార్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలి

- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్



మెదక్, నవంబర్ 3:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన శంకరంపేట-ఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జబ్బుచీ, ఈ-సాక్ష్య అప్లికేషన్లలో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్, శంకరంపేట-ఆర్ ఎస్ఐ శివనందం, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కరువులో కూలీలందరికీ ఉపాధి పని కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య



ఇబ్రహీంపట్నం, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : కరువులో కూలీలందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య కోరారు. మంగళవారం యాచారం మండలం చౌదర్పల్లి గ్రామంలో పనిచేస్తున్న మొగుళ్లవంపు గ్రామ ఉపాధిహామి కూలీలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య మాట్లాడుతూ... కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా మున్సిపాలిటీలల్లో పనులు ప్రారంభించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలల్లో ఇవ్వటికే వనులు లేఖ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. ఉపాధి హమి చట్టం నేడు ఎల్ నీనో ప్రభావంతో భూగర్భ జలాలు అడగంటి పోవడంతో వ్యవసాయం పూర్తిగా దెబ్బతిని తీవ్రమైన కరువు నెలకొందన్నారు. గ్రామాల్లో ఇప్పడికే పనులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి హామీకి నిధులు పూర్తిగా100 శాతం కేంద్ర ప్రభుత్వం భరించి చట్టానికి కావాల్సిన బడ్జెట్ పెంచాలన్నారు. సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలన్నారు. రోజుకూలీ రూ. 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిముట్లు గడ్డపార తట్ట, పారా ఇవ్వాలన్నారు. యదావిధిగా మేట్ల వ్యవస్థను కొనసాగించాలన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఆర్ డీ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ధర్నాకు కూలీలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి



మహబూబ్నగర్ : జిల్లాలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం మహబూబ్నగర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర సంబంధిత విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పాఠశాలల విద్యా పురోగతి, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల కొరత, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు చేపట్టిన వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియలో భాగంగా ఇతర పాఠశాలలకు కేటాయించిన ఉపాధ్యాయులు వెంటనే విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల రిపోర్టింగ్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. విద్యార్థులకు పాఠశాల యూనిఫారాల పంపిణీని దీపావళి నాటికి అన్ని పాఠశాలల్లో వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.

నవంబర్ 5వ తేదీన అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్--టీచర్ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నవంబర్ నెలను వంద శాతం విద్యార్థుల హాజరు మాసంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వంద శాతం హాజరు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్నినో పరిస్థితులు, వాటి ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మెగా పేరెంట్--టీచర్ సమావేశాల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ఎల్నినోపై అవగాహన కల్పించాలని సూచించారు.

ప్రశస్త్ర గ్రా=ూూూూూ?) కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని, ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు 30 నిమిషాల అవగాహన వీడియోను తప్పనిసరిగా వీక్షించాలని ఆదేశించారు.

సమావేశంలో సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు బూట్లు, యూనిఫారాల కొలతలు, పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్), ఎస్ఏ-1 పరీక్షల మార్కుల నమోదు, విద్యార్థుల ఆధార్ నమోదు, తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ (ఎంబీయూ), డ్రాప్ బాక్స్, అపార్ ఐడీల జారీ, జీపీ, ఈపీ, ఎఫ్పీ స్థితి, పాఠశాల స్థాయిలో జీసీఈఏసీ కార్యకలాపాలు, స్వీయ రక్షణ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. అలాగే ఆయా కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, ఏఎంఓ డి. శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్వోలు, ప్రిన్సిపాళ్లు, మిస్కోలు, సీసీవోలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

వరి పొలం బడి క్షేత్ర దినోత్సవం

-వరి పొలం బడి క్షేత్ర దినోత్సవంలో సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన

కొమురవెల్లి, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): కొమురవెల్లి మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో-ూహీూ పథకం ద్వారా వరి పొలం బడి క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర పోషక యాజమాన్యం మరియు సమగ్ర సస్యరక్షణ అంశాలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు వరి పంటలో నేల పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రీయ ఎరువుల ప్రాధాన్యత, రసాయన ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులో వినియోగించడం, అధిక యూరియా వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలను వివరించారు.

వరి పంటలో ఆశించే చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించడం, మిత్ర పురుగులను సంరక్షించడం, పొలాన్ని నిరంతరం పరిశీలించడం, అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించడం వంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

పొలంలో పంట పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. సమతుల్య ఎరువుల వినియోగం, శాస్త్రీయ సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ భవ్య మేడమ్, జిల్లా వ్యవసాయ అధికారి (ణూూా) సిద్ధిపేట స్వరూప రాణి మేడమ్, సహాయ వ్యవసాయ సంచాలకులు (ూణూా) చేర్యాల ఇన్‌ఛార్జి పద్మ మేడమ్,-ూహీూ-దీు చేర్యాల చైర్మన్ జక్కుల తిరుపతి, కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి వ ద్మ అంజనేయులు ముఖ్య అతిథులుగా



హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి (హీూా) కొమురవెల్లి, కొమురవెల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (ూజూలు), గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల ఆందోళన

మూడేళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగింపు.. నెలకు రూ.18 లక్షల అద్దె చెల్లింపు

వసతి గృహం, ట్రావెలింగ్ క్యాంటీన్ సౌకర్యాలు కల్పించాలంటూ రెండు రోజులుగా విద్యార్థుల ధర్నా

ఇబ్రహీంపట్నం, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు కనీస వసతుల కోసం ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. గత మూడేళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగుతున్న మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు సుమారు రూ. 18 లక్షల అద్దె చెల్లిస్తున్నప్పటికీ విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించకపోవడంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భరత్ ఇంజినీరింగ్ కళాశాల భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు వసతుల లేమిపై రెండు రోజులుగా కళాశాల ఎదుట ఆందోళన చేపడుతున్నారు. తమకు కనీస అవసరాలైన వసతి గృహం, క్యాంటీన్ సౌకర్యాలు అందుబాటులో లేవని, దీంతో చదువుతో పాటు రోజువారీ జీవనంలోనూ అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మూడేళ్లుగా హామీలే.. పరిష్కారం ఏదీ?

కళాశాలలో నెలకొన్న సమస్యలను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం



లభించలేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. గత మూడేళ్లుగా కలెక్టర్, ఆర్డీఓలు సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ ఆ హామీలు కార్యరూపం దాల్చడం లేదని విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిసారీ అధికారులు హామీలు ఇవ్వడం, సమస్యలు మాత్రం యథాతథంగా ఉండటంతో ఇక ఆందోళనకు దిగక తప్పలేదని చెబుతున్నారు.

విద్యార్థుల ప్రధాన డిమాండ్లు ఇవే!

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేయాలని, నాణ్యమైన భోజనం అందించేందుకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడాలని, మూడేళ్లుగా కొనసాగుతున్న సమస్యలకు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. అద్దె భవనానికి నెలకు లక్షల రూపాయలు వెచ్చిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేకపోవడంపై సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని వారు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు ప్రభుత్వం స్పందించి, తక్షణమే వసతి గృహం, క్యాంటీన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15వ తేదీ నుండి చేపట్టనున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో మంచాల మండలంలోని ఆశాలు సమ్మెలో పాల్గొంటారని తెలియజేస్తూ మంగళవారం మంచాల, ఆరుట్ల పీహెచ్సి సెంటర్ లో సిఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల డిసెంబర్ 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆశాల నిరవధిక సమ్మె జరుగుతుందని చెప్పారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదు.



ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు

ఆశా వర్కర్లకు నెలకు రూ. 18,000 స్థిర వేతనం చెల్లించాలి. రూ. 50 లక్షల ఇన్సూరెన్స్, రూ. 50,000 ప్రసూతి ఖర్చులు కల్పించాలనీ కోరారు. ఆశలకు రిటైర్మెంట్ బెనిఫిట్‌గా రూ. 5 లక్షలు చెల్లించాలి. పెన్షన్ సౌకర్యం, ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, సంవత్సరానికి 20 రోజుల క్యాజువల్ లీవ్, ఆరు నెలల ప్రసూతి సెలవులు కల్పించాలనీ అన్నారు. అర్హత కలిగిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ అవకాశాలు కల్పించి రెండవ పీఆర్సీలో ఆశా వర్కర్లకు కనీసం రూ. 30,000 వేతనం నిర్ణయించాలన్నారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలనే డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ నాయకులు నవనీత, అమృత, అలివేలు, జ్యోతి, మంజుల, కవిత, అమృత, మనీలా, పద్మ, సంతోష, విజయలక్ష్మి, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయతకు అభిమానం తోడైతే కళా రూపంలో చిరస్మరణీయమైన కానుక

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : బీసీ సెల్ అధ్యక్షుడు దొండి రమణ గౌరవనీయులు డాక్టర్ మధు శేఖర్ గారి జన్మదినం పురస్కరించుకొని నా శ్వాహ స్తాలతో ఆయన చిత్రపటాన్ని ఎంతో అభిమానంతో పెన్సిల్ ఆర్ట్ రూపంలో చిత్రించి స్వయంగా ఆయనకు బహుకరించడం నాకు ఎంతో ఆనందాన్ని సంతృప్తిని కలిగించింది ఒక వ్యక్తిపై ఉన్న గౌరవం అభిమానం మాటల్లో కాకుండా మన కళా ద్వారా వ్యక్తపరచడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతి నా చేతులతో గీసిన ఈ చిన్న కళారూపాన్ని. ఆయనకు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని దొండి రమణ అన్నారు సమాజ సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ చేయూత స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఆర్మూర్ లోని ఎం జే హాస్పిటల్ డాక్టర్ మధు శేఖర్ గారికి. మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో. కలకాలం వర్ధిల్లుతూ మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని దొండ రమణ అన్నారు.

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్

బెల్లంపల్లి కమిటీ ఎన్నిక..

- అధ్యక్షుడిగా మాసు సుధాకర్..

- ప్రధాన కార్యదర్శిగా మురళి శ్రావణ్

బెల్లంపల్లి నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యూ) బెల్లంపల్లి కోర్టు కమిటీ ఎన్నికలు నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా మాసు సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మురళి శ్రావణ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జాడి రాజేష్, దేవరాజ్, సహాయ కార్యదర్శులుగా అనిల్ కుమార్, జూబేర్, కోశాధికారిగా కుమార్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా గొర్లపల్లి రమేష్, సజ్జనపు సంతోష్, కందుల సందీప్, బుర్సా రమేష్, దాట్ల సతీష్, మద్దిబోయిన శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

మహిళా కమిటీ కన్వీనర్‌గా తౌటం సౌమ్య, కో-కన్వీనర్లుగా పీక మమత, అరకొండ లావణ్య, దుర్గం గౌతమి ఎన్నికయ్యారు. సభ్యులుగా ఉమారాణి, స్వర్ణలత ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కొయ్యల ఏమాజి వెల్లడించారు.



అయ్యప్ప, భవానీ మాలాధారణ భక్తులకు నిరంతర అన్నప్రసాద సేవ!

- నవంబర్ 3 నుంచి డిసెంబర్ 25 వరకు అన్నప్రసాద కార్యక్రమం

-శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన సేవ

సుభాష్‌నగర్, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): కార్తీక మాసం, అయ్యప్ప స్వామి మండల దీక్షల ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులకు అన్నప్రసాద సేవ అందించేందుకు సుభాష్‌నగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సమితి ఆధ్వర్యంలో నవంబర్ 3 నుంచి డిసెంబర్ 25 వరకు నిరంతరాయంగా అయ్యప్ప స్వామి, భవానీ మాలాధారణ చేసిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం కొనసాగనుంది. భక్తి, సేవ, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే అన్నదాన కార్యక్రమం ద్వారా దీక్షలో ఉన్న స్వాములకు, అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం అందించనున్నారు. దీక్షా సమయంలో భక్తులకు అన్నప్రసాదం అందించడం భగవంతునికి సేవ చేయడంతో సమానమనే పవిత్ర సంకల్పంతో సమితి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది.

సుమారు 53 రోజులపాటు కొనసాగే ఈ అన్నప్రసాద సేవ ద్వారా భక్తులకు ఆత్మీయ ఆతిథ్యం అందించనున్నారు. అయ్యప్ప స్వామి, భవానీ మాలాధారణ చేసిన భక్తులు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి నిర్వాహకులు కోరుతున్నారు.

భక్తితో ప్రారంభించిన ఈ అన్నదాన సేవ విజయవంతంగా కొనసాగాలని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

స్వామియే శరణం అయ్యప్ప!

ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించిన గ్రామ సర్పంచ్

- 120 రోజుల పని అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్

ముధోల్ :నవంబర్ 03, (విజన్ ఆంధ్ర): మండలంలోని అష్ట గ్రామంలో పాత ఊరి వద్ద పంట కుంట తవ్వకం పనులకు వచ్చిన ఉపాధిహామీ కూలీలకు గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సుమారు 544 మంది జాబ్ కార్డు హోల్డర్లు ఉన్నారని, ప్రతి ఒక్కరూ 120 రోజుల పని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.

వీబీ–జీ రామ్‌జీ పథకం ముఖ్య ఉద్దేశాలను వివరిస్తూ, గ్రామంలో ఉపాధి పనుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉన్నందున నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.రైతుల పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్లు, గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు వంటి పనులు చేపట్టడం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామంలో



మౌలిక వసతులను మెరుగుపరచుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే ఉపాధి కూలీల పనులకు వెళ్లేందుకుగ్రామపంచాయతీ తరపున ట్రాక్టర్ సౌకర్యం కల్పిస్తామని, తాగునీరు కూడా అందిస్తామని తెలిపారు.కూలీలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, మేటీలు సూర్గుల అన్వేష్, చిక్కాల పోశెట్టి, రేకుల రవి, ఉపాధిహామీ కూలీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్‌అండ్ యాంటీ కరప్షన్ ఇండియా తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడుశ్రీరామ్ వెంకటేష్

భిక్కనూర్, నవంబర్ 03 (విజన్ ఆంధ్ర): నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ కామారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంస్థ కార్యకలాపాలు, భవిష్యత్తులో చేపట్టనున్న సేవా కార్యక్రమాల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమస్యల పరిష్కారం, బాధితులకు న్యాయం జరిగేలా అండగా నిలవడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంస్థకు ఉన్న గుర్తింపు బాధ్యతలను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో నమ్మకం పెంపొందించుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.

ఎస్పీ సూచనలపై స్పందించిన శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన, బాధితులకు అండగా నిలవడం,



సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్పీ సూచనలను పాటిస్తూ ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.

ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



బెల్లంపల్లి, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): తాండూరు మండలం రేచిని గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకంలో భాగంగా బాలల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి అగ్నిమాపక కేంద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామగౌని సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన రక్షణ చర్యలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా వివరించారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానాలను తెలియజేశారు. ఈ ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



అక్రమ ఇసుక రవాణాపై రేగొండ పోలీసుల కఠిన చర్యలు

- ప్రభుత్వ అనుమతులతోనే ఇసుక రవాణా చేయాలి...

- రేగొండ ఎస్సై సుధాకర్..

రేగొండ, నవంబర్ 3 (విజన్ ఆంధ్ర): రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రూపిరెడ్డిపల్లి గ్రామ శివారులో మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం ఉదయం పోలీసులు గుర్తించారు.

మంగళవారం ఉదయం

పోలీసులు నిర్వహించిన తనిఖీలలో రాజు అనే వ్యక్తి ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత ట్రాక్టర్ట్రాక్టర్ రాజు మరియు దానికి సంబంధించిన ఓనర్ అయిన పట్టెం కోటి లింగం పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని రేగొండ ఎస్సై సుధాకర్ తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, తరలించడం లేదా అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేగొండ SI, D. సుధాకర్ హెచ్చరించారు.

రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్

భూపాలపల్లి నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సత్వర వైద్య చికిత్స అందించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్, రహవీర్ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ సూచించారు.ప్రధానమంత్రి రాహత్ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కిరణ్ ఆసుపత్రి, యోధా ఆసుపత్రి, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, మహాదేవపూర్, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రులు కలిపి మొత్తం ఐదు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాద బాధితులను ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రోత్సాహకం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం రహవీర్ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన వారికి ఒక్కో ప్రమాద ఘటనకు రూ. 25 వేల నగదు ప్రోత్సాహకం అందజేయడంతో పాటు, దేశవ్యాప్తంగా ప్రతిఏటా అత్యుత్తమ సేవలు అందించిన వది మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున జాతీయ స్థాయి అవార్డులు అందజోస్తారని వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయాలని, క్షతగాత్రులను సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని ఎస్పీ గారు సూచించారు. ప్రమాద బాధితులను చూసి నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో స్పందించి, సకాలంలో వైద్య సహాయం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రధానమంత్రి రాహత్, రహవీర్ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు కోరారు.



అనాథ వృద్ధులకు అండగా వెంకటయ్య సేవలు అభినందనీయం

-మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

కల్వకుర్తిలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ల వెంకటయ్య జన్మదిన వేడుకలు - ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నేతలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, కల్వకుర్తి,విజన్ ఆంధ్ర, నవంబర్ 3:

సమాజంలో నిరాదరణకు గురైన అనాథ వృద్ధులకు అండగా నిలుస్తూ, వారికి కన్నబిడ్డలా సేవలందిస్తున్న కల్వకుర్తి వృద్ధాశ్రమ నిర్వాహకులు, ప్రముఖ సామాజిక సేవకులు, సీనియర్ జర్నలిస్టు పెరుమాళ్ల వెంకటయ్య చేస్తున్న సేవలు అభినందనీయం, ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కొనియాడారు.

మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో పెరుమాళ్ల వెంకటయ్య జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్ కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.

ముందుగా వృద్ధుల సమక్షంలో వెంకటయ్య కేక్ కట్ చేసి, వృద్ధులకు స్వయంగా తినిపించి తన జన్మదినాన్ని వారితో పంచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నేతలు బృంగి ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, చిత్తారి శ్రీనివాసులు, మక్బుల్ తదితరులు వెంకటయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. “డబ్బు, హోదా ఉన్నా వృద్ధులను పట్టించుకోని ఈ రోజుల్లో, సొంత కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి అనాథ వృద్ధుల కోసం ఆశ్రమాన్ని నడుపుతూ, వారికి అన్నీ తానై సేవ చేస్తున్న వెంకటయ్య గారు నిజమైన సామాజిక సేవకుడు. ఆయన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలి. ఆయనకు పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటాం” అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ బి. పద్మ, వృద్ధులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వ్యవసాయ ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా

– మూడు ట్రాక్టర్లు సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు

భూపాలపల్లి నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) వ్యవసాయ అవసరాల కోసం వినియోగించాల్సిన ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా చేపడుతున్న వారిపై భూపాలపల్లి రవాణాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. వ్యవసాయ ట్రాక్టర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తూ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. పట్టణంలోని మంజూరు నగర్, బాంబులగడ్డ ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అవసరాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తూ మట్టి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఫహిమ సుల్తానా, శ్రీనివాస్ పాల్గొన్నారు. వ్యవసాయ ట్రాక్టర్లను వాణిజ్య రవాణాకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై తనిఖీలు కొనసాగిస్తూ చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

పెళ్లి చేయడం లేదనే మనస్తాపంతో

యువకుడి ఆత్మహత్య



దౌల్తాబాద్,నవంబర్ 3(విజన్ ఆంధ్ర): వివాహం చేయడం లేదనే మనస్తావంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన తూర్పు రవి (32) టెంట్‌హౌస్‌లో కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా తనకు వివాహం చేయడం లేదనే విషయమై మనస్తాపానికి గురవుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి 11.45 గంటల సమయంలో ఇంటి ముందు ఉన్న సీతాఫలం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్సై గంగాధర అరుణ్‌కుమార్ తెలిపారు.

గ్రామపంచాయతీ ప్రాంగణంలో మందుబాబుల హంగామా!

- సర్పంచ్, వార్డు సభ్యుల ఫ్లెక్సీ చించివేత.. ఎక్కడపడితే అక్కడ మద్యం సీసాలు

- ప్రభుత్వ కార్యాలయానికే రక్షణ కరువు.. స్థానికుల ఆందోళన



భీమదేవరపల్లి: మండలంలోని రాంనగర్ మంగళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కొందరు మందుబాబులు వీరంగం సృష్టించారు. సోమవారం రాత్రి గ్రామపంచాయతీ ప్రాంగణంలో మద్యం సేవించిన గుర్తుతెలియని వ్యక్తులు అక్కడ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఫ్లెక్సీని చించివేసి ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా మద్యం సేవించిన అనంతరం ఖాళీ మద్యం సీసాలను కార్యాలయ ప్రాంగణంలోనే ఎక్కడపడితే అక్కడ పడేసి వెళ్లిపోయారు.

గ్రామ ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించే గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలను ధ్వంసం చేయడమే కాకుండా ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాన్నే మద్యం సేవించే అడ్డాగా మార్చడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మద్యం మత్తులో కొందరు వ్యక్తులు తరచూ ఇలాంటి గందరగోళాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి గ్రామపంచాయతీ ప్రాంగణంలో మద్యం సేవించి, ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బిజెపి ఆధ్వర్యంలో సర్ప్రక్రియ పై మేదావుల సదస్సు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 3 : దేశంలో సర్ పక్రియ జరుగుతున్న తీరుపై ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలను బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం గమనిస్తుందని,ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు సుప్రీంకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘంను తప్పుపట్టే విధంగా రాజ్యాంగ వ్యవస్థ కించపరిచే విధంగా కొన్ని శక్తులను ప్రయత్నిస్తున్నందున ఈ నేపథ్యంలో ప్రజలకు జాగృత పరిచే ఉద్దేశంతో హుస్నాబాద్ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మొదట మేధావులతో చర్చిద్దాం అని తెలంగాణ బిజెపి పార్టీ నిర్ణయించిందని బిజెపి నాయకులు తెలిపారు. మంగళవారం సాయంత్రం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మేధావుల సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికారప్రతినిధి మరియు ఐటీ సెల్ ఇంచార్జి పోరెడ్డి కిషోర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు కిషోర్ రెడ్డి మేధావుల సమావేశం నూద్దేశించి మాట్లాడుతూ 1950 నుండి ఇప్పటికి 12 సార్లు ఎన్నికలు జరిగాయని,గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా గెలిచిందని, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ కావాలని సర్ పక్రియపై కేంద్రంపై దుష్టాచారం చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం బిజెపి నాయకులు లక్కిరెడ్డి తిరుమలరెడ్డి, దొడ్డి శ్రీనివాస్,భూక్య సంపత్ నాయక్, తగరపు లక్ష్మణ్, తోట సమ్మయ్య, తోట స్వరూప, రామంచ మహేందర్ రెడ్డి,రాయికుంట చందు నాయకులు కార్యకర్తలు మేధావులు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు అండగా న్యాయసేవాధికార సంస్థ

- గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్

- 9 నవంబర్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా వారోత్సవాలు ప్రారంభం

భూపాలపల్లి నవంబర్ 03 (విజన్ ఆంధ్ర) అర్హులైన బాధితులకు అండగా న్యాయసేవాధికార సంస్థ నిలుస్తుందని గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ అన్నారు. నవంబర్ 9 జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఐ.సి.డి.ఎస్. ఆఫీసులో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, వయోవృద్ధులు మరియు ఎస్సి, ఎస్టీ లు, ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారికీ న్యాయసేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. కుటుంబాలు బాగున్నప్పుడు సమాజం బాగుంటుందని, కుటుంబంలోని తల్లిదండ్రులు వారి పిల్లల పెంపకంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, జిల్లా పరిరక్షణ అధికారులు రాజకొమురయ్య, వెంకటస్వామి, హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి, సఖి సెంటర్ కోఆర్డినేటర్ గాయత్రీ, న్యాయసేవాధికార సంస్థ సూపెరింటెండెంట్ రఘురాం, సిబ్బంది అంబాల దేవేందర్, రమేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఒక్క గుట్కా పొట్లం నోట్లో ఏం చేస్తుందో తెలుసా..?

చూస్తే వణికిపోతారు..!

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 3 (విజన్ ఆంధ్ర బ్యూరో): భారతదేశంలో లక్షలాది మంది ప్రతిరోజూ గుట్కా, తంబాకు తింటున్నారు. అయితే ఆ చిన్న పొట్లం మీ నోటి లోపల ఎంత పెద్ద విధ్వంసం సృష్టిస్తుందో ఈ వీడియోలో 3 డి లో చూడండి.

గుట్కాలో సుపారీ, తంబాకు, సున్నం ఉంటాయి. మీరు దాన్ని నమిలినప్పుడు దానిలోని పదునైన కణాలు మీ నోటి లోపలి మృదువైన చర్మాన్ని లోపలి నుంచి పూర్తిగా చీల్చేస్తాయి. ఆ చిన్న చిన్న గాయాల ద్వారా తంబాకులో ఉన్న 70కి పైగా ప్రమాదకరమైన క్యాన్సర్ కారక రసాయనాలు నేరుగా మీ రక్తంలోకి వెళ్లిపోతాయి.

నిరంతరం గుట్కా తినడం వల్ల నోటి లోపలి చర్మం ప్లాస్టిక్ లాగా గట్టిగా మారిపోతుంది, దీంతో నోరు పూర్తిగా తెరవలేని పరిస్థితి వస్తుంది. దీన్నే సబ్ మ్యూకస్ ఫైబ్రోసిస్ అంటారు.

కానీ అసలు ప్రమాదం ఆ తర్వాతే మొదలవుతుంది. ఈ విషపూరిత రసాయనాలు మీ ఆరోగ్యకరమైన కణాల్లోకి చొచ్చుకుపోయి వాటి డి ఎన్ ఏ, ని శాశ్వతంగా దెబ్బతీస్తాయి. డిఎన్ఏ దెబ్బతిన్న తర్వాత మీ నోటి కణాలు అదుపు తప్పి వేగంగా పెరగడం మొదలెడతాయి, ఒకదానిపై ఒకటి పేరుకుపోతాయి.

ఈ కణాల విచిత్రమైన గుంపు నెమ్మదిగా పెద్ద క్యాన్సర్ కణితిగా మారి నోటి చర్మాన్ని పూర్తిగా చీల్చేస్తుంది. సకాలంలో పట్టించుకోకపోతే ఈ క్యాన్సర్ కణాలు రక్తం ద్వారా ఊపిరితిత్తులు, లివర్ వరకు చేరి శరీరమంతా వ్యాపిస్తాయి.

ఈ వ్యాధికి చికిత్స చాలా బాధాకరంగా ఉంటుంది, సర్జరీ ద్వారా నోరు లేదా దవడలో పెద్ద భాగాన్ని కోసి తీసేయాల్సి వస్తుంది.



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆకస్మిక తనిఖీ



మహబూబ్నగర్ : మంగళవారం రంగారెడ్డి గూడా లోని రెండు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు గారు ఆకస్మికంగా తనిఖీ చేసి క్లోజ్ చేయడం జరిగింది. అంతకుముందు డిఎంహెచ్ఓ గారు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను తనిఖీ చేసినా సందర్భంలో హై యాంటీబయాటిక్స్ మరియు ఫ్లూయిడ్స్ మరియు అనుమతి లేకుండా మందుల నిలువలను కనుగొనడం జరిగింది. అదేవిధంగా వాడిన చిరంజీలు,సెలైన్ బాటిల్స్ ను రోజుల తరబడి నిల్వ ఉంచడం జరిగింది. వీటిని సైంటిఫిక్ లో డిస్పోజల్ చేయాల్సి ఉంది. లేనిచో ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. పై తెలిపిన ఉల్లంఘనల కారణంగా అట్టి రెండు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను మూసి వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్ నోడల అధికారి, హనుమంతు హెల్త్ ఎడుకేటర్, సిద్ధిక్ పాల్గొన్నారు.

రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

కరెన్సీ నోట్లతో రైతును అధికారి వద్దకు పంపించారు. రైతు నుంచి లంచం తీసుకుంటుండగానే ముందుగా మాటు వేసి ఉన్న ఏసీబీ అధికారులు దాడి చేసి రమేష్ ను అదుపులోకి తీసుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, విచారణ నిమిత్తం ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే భయపడవద్దని, వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

ఎమినిటీస్ స్థలాల విక్రయాన్ని అడ్డుకుంటాం

హౌసింగ్ బోర్డు వేలం ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 3 (ప్రజా ప్రతిభ ప్రతినిధి):

కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన ఎమినిటీస్ స్థలాలను ఖాళీ స్థలాలుగా చూపిస్తూ బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు హౌసింగ్ బోర్డు అధికారులు చేపట్టిన చర్యలను వెంటనే నిలిపివేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను విక్రయించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు.

లక్షలాది మంది నివసిస్తున్న కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో కనీసం ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేదని, పెట్రోల్ బంక్ ఏర్పాటుకు లేఅవుట్లో కేటాయించిన స్థలాలను సైతం కమర్షియల్ ప్లాట్ల పేరుతో వేలానికి పెట్టడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. జేఎన్టీయూ, హైటెక్ సిటీ రోడ్డులోని ఫోరమ్ మాల్ చౌరస్తా వద్ద ఉన్న సుమారు 2,500 గజాల స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఆ స్థలాన్ని వాణిజ్య అవసరాల కోసం వేలం వేయడానికి అధికారులు ప్రయత్నించడం సరికాదన్నారు. హౌసింగ్ బోర్డు అధికారుల తీరు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పార్కుల స్థలాలను కూడా వదిలిపెట్టే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిమితంగా ఉన్న ఎమినిటీస్ స్థలాలను విక్రయించడం వల్ల కాలనీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. సుమారు 50 ఏళ్ల క్రితం లేఅవుట్ రూపొందించిన సమయంలో అప్పటి జనాభా, అవసరాలకు అనుగుణంగా కేటాయించిన స్థలాలు, ప్రస్తుతం కాలనీ విస్తరించి జనాభా గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న కొద్దిపాటి ప్రజా అవసరాల స్థలాలను కూడా విక్రయించాలనుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమినిటీస్ స్థలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించనివ్వబోమని, అవసరమైతే స్థానిక కాలనీ వాసులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి హౌసింగ్ బోర్డు భూముల విక్రయాలపై చర్చించారు. కాలనీ భవిష్యత్తు, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేలం ప్రక్రియను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీ ప్రయోజనాల పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.